TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | సోమవారం మే 25, 2026 | సంపుటి : 01 సంచిక : 116 | పేజీలు 5 వెల-2/- MANAMAHATINEWS.COM

# ఆల్చిప్పల కోసం నదిలో దిగి..

## ఒకే కుటుంబంలోని 8మంది మృతి



బెంగళూరు : కర్ణాటకలోని తత్తెహక్కలు నదిలో వేటకు దిగిన ఒకే కుటుంబానికి చెందిన 11 మంది గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని.. జాలర్ల సాయంతో 8మంది మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో 7మంది మహిళలు, ఒకరు పురుషుడు ఉన్నట్లు గుర్తించారు. మిగిలిన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ సమయంలో నదిలో ఆల్చిప్పలు విరివిగా దొరుకుతాయి. దీంతో భత్కళ తాలూకా సిరాలి గ్రామానికి చెందిన ఓ కుటుంబం (14మంది) ఉదయం 10గంటల సమయంలో ఆల్చిప్పల కోసం నదిలోకి దిగారు.


మిగతాది 2లో

# ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలిసి నడుస్తాం: రూబియో



మిగతాది 2లో

## ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించవద్దు



- ఈ ఏడాదిలోనే వరి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లించాం
- తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా అధికారులు వ్యవహరించవద్దు
- వర్షాలతో ధాన్యం తడిచినా కొనుగోలు చేయాల్సిందే

2లో

## ‘డిజిటల్ అరెస్టు’తో.. వృద్ధురాలి నుంచి రూ.24 కోట్లు లూటీ



2లో

# కొనసాగుతున్న ఎండల తీవ్రత



## తూర్పుగోదావరి జిల్లాలో 48.3 డిగ్రీలు

- తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత కొనసాగుతోంది. ఏపీలో అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 48.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.
- ఈ మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 48.1, ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరంలో 47.3, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

### ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు

చిట్యాల (తూర్పుగోదావరి జిల్లా) --- 48.3°C

పిడుగురాళ్ల (పల్నాడు జిల్లా) --- 48.1°C

తణుకు (పశ్చిమగోదావరి జిల్లా) --- 48.1°C

కుక్కునూరు (ఏలూరు జిల్లా) --- 47.3°C

కూనవరం (పోలవరం జిల్లా) --- 47.3°C

నందివాడ (కృష్ణా జిల్లా) --- 47.1°C

17 జిల్లాల్లోని 174 మండలాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటాయి.

రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు ఇలాంటి పరిస్థితులే ఉంటాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 మధ్య బయటకు రావద్దు. అప్రమత్తంగా ఉండండి.

### తెలంగాణలో..



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం కుంచవెల్లిలో --- 46.5°C

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూర్‌లో --- 46.4°C

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో --- 46.3°C

2లో

## విద్యార్థి మిత్ర కిట్లపై వైకాపాది తప్పుడు ప్రచారం: మంత్రి లోకేశ్



అమరావతి: విద్యార్థి మిత్ర కిట్లు నిలిపివేశామని వైకాపా తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూనిఫామ్, షూ, బ్యాగ్‌లు, పుస్తకాలు ఇవ్వడం లేదనేది తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు. పాఠశాలలు తెరిచే నాటికి పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ అందిస్తామన్నారు. యూనిఫామ్, బ్యాగులు, బూట్ల పంపిణీ నెలరోజులు ఆలస్యం అవుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా కిట్ల పంపిణీలో కాస్త ఆలస్యం జరుగుతోందన్నారు. అధికారుల ప్రకటనను వక్రీకరించడం జగన్ వంకరబుద్ధికి నిదర్శనమని విమర్శించారు.

## కాలినడకన తిరుమల చేరుకున్న రామ్మోహన్ నాయుడు దంపతులు



2లో

## మొక్కజొన్న కొనుగోళ్లపై సీఎం కీలక నిర్ణయం: మంత్రి తుమ్మల



2లో

హైదరాబాద్: మొక్క జొన్న కొనుగోళ్లపై కేంద్రం స్పందించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం ఇప్పటికే కేటాయించిన రూ. 4వేల కోట్లకు అదనంగా మరో రూ. 1800 కోట్లు.. సీఎం కేటాయించారని చెప్పారు. ఈ ఏడాది రబీ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్రంలో మొక్కజొన్న భారీ దిగుబడుల వచ్చిన నేపథ్యంలో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. రూ. 1100 కోట్లతో మొక్క జొన్న కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

## పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు..

### రాజపత్రం విడుదల చేసిన కలెక్టర్



2లో

బాపట్ల: బాపట్ల జిల్లా పిట్టలవానిపాలేనికి చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేస్తూ కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదివారం రాజపత్రం విడుదల చేశారు. క్రైస్తవ మతం ఆచరిస్తున్న పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేయాలని కోరుతూ పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలేనికి చెందిన అక్కల రామిరెడ్డి ఫిర్యాదు చేశారు.

# ప్రభుత్వ పథకాలపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం



- జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం అమలు: భట్టి విక్రమార్క
- రాష్ట్రంలోని 1.06 కోట్ల కుటుంబాలకు పథకం ద్వారా లాభం
- ప్రభుత్వ పథకాలపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోంది
- తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఇంటింటి ప్రచారం చేపడతాం
- కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజా సంక్షేమం దెబ్బతిందని భట్టి విమర్శ
- మహిళలకు వడ్డీలేని రుణాలపై గత ప్రభుత్వం హామీ నిలబెట్టుకోలేదన్నారు

ఖమ్మం కార్పొరేషన్: రాష్ట్ర అవతరణ వేడుకను పురస్కరించుకుని జూన్ రెండో తేదీ నుంచి ఇందిరమ్మ బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని, తద్వారా రాష్ట్రంలో 1.06 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాటిని తిప్పికొట్టేందుకు త్వరలో ఇంటింటి ప్రచారం చేపడతామన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే, అనంతరం అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని పక్కనబెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు.

2లో

# సంపాదకీయం

## చాయిస్ ఈజ్ యువర్స్ మిస్టర్ జగన్‌రెడ్డి!

ఒళ్లంతా బురద పులుముకున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాను పూసుకున్న బురదను ఇతరులకు అంటించాలనుకుంటున్నారు.
తమ కుటుంబంలో జరిగిన మూడు మరణాలను ప్రస్తావించడం ద్వారా మళ్లీ సానుభూతి పొందాలని జగన్ ప్రయత్నిస్తున్నారేమో తెలియదుగానీ తమ కుటుంబ రక్త చరిత్రను ఆయనే బయటపెట్టుకున్నారు. రాజారెడ్డి (వైఎస్ తండ్రి) ఎలాంటి వారు? ఎన్ని నేరాలు చేశారు? వంటి విషయాలను తాను సీఎం అయ్యాక ప్రజలు మరచిపోయేలా రాజశేఖరరెడ్డి చేయగలిగారు.
పోయినోళ్లందరూ మంచోళ్లని సర్దుకుపోయే ఉదారవాదం మన నైజం కాబట్టే మరణానంతరం వైఎస్ 'మహానేతగా' మారిపోయారు. నిజానికి రాజారెడ్డి కంటే వైఎస్సే 'డేంజరస్' అని సీమకు చెందిన, మరీ ముఖ్యంగా కడపకు చెందిన ఆయన ప్రత్యర్థులు గజగజ వణుకుతూ వారికి ఎదురైన భయానక అనుభవాలను చెబుతుంటారు.వైఎస్ మరణాన్ని కొంతకాలం, వివేకానంద రెడ్డి హత్యను మరికొంత కాలం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్న జగన్ రెడ్డి తాను తులసి మొక్కను అని చెప్పుకోవడాన్ని మించిన జోక్ మరేమి ఉంటుంది?మనం మంచివాళ్లం అవునా కాదా అన్నది ముందుగా మన కుటుంబ సభ్యులే సర్టిఫికెట్ ఇవ్వాలి. జగన్ ఉత్తమ మానవుడు అని వైఎస్ కుటుంబ సభ్యుల్లో ఒక్కరైనా సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వడం లేదన్న ప్రశ్నకు సమాధానం రావాలి కదా?నిజానికి వైఎస్ కుటుంబానికి ప్రారంభంలో ఆస్తిపాస్తులు పెద్దగా లేవు. రాజారెడ్డి తండ్రి వెంకటరెడ్డి చాలా చిన్న రైతు. రాజారెడ్డి ఫ్యాక్షన్ మార్గాన్ని ఎంచుకున్న తర్వాత వైఎస్ కుటుంబానికి ఆస్తులు సమకూరడం మొదలైంది. వైఎస్ సీఎం అయ్యాక జగన్ విన్యాసాలు చూశాం. ఈ దేశ చరిత్రలోనే ఎవరూ నిర్మించలేని విధంగా వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. పేర్ల పార్థసారథి రెడ్డి చెబుతున్నట్టుగా రాజారెడ్డి కుటుంబం రక్తపు కూడు తిని పెరిగిందన్న మాట!జగన్ గురువారం విలేకరుల సమావేశంలో నా పేరు కూడా ప్రస్తావించారు. పేరు ప్రస్తావనకే పరిమితం కాకుండా అమరావతిలో ప్లాట్ల కేటాయింపులో నా కుమారుడు, కుమార్తె అనుచిత లబ్ధి పొందినట్టుగా ఆరోపణలు చేశారు...నువ్వు ఆరోపణ చేయడం- నేను సమాధానం చెప్పడం కాదు గానీ, ఒక పని చేద్దాం! ప్లాట్ల కేటాయింపులో అధికారులను నేను గానీ, మా సిబ్బంది గానీ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావితం చేసినట్టుగా జగన్ అండ్ కో రుజువు చేస్తే సదరు ప్లాట్లను తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళంగా ఇచ్చేస్తాం. జగన్ అండ్ కో మాత్రమే కాదు ఇతరులు ఎవరైనా మేం అనుచిత లబ్ధి పొందినట్టు రుజువు చేసినా సదరు ప్లాట్లను వారికి ఉచితంగా ఇచ్చేస్తాం. మేం తప్పు చేసినట్టు లేదా అయాచిత ప్రయోజనం పొందినట్టు రుజువు చేస్తే సదరు ప్లాట్లను జగన్‌కి ఇవ్వడానికి కూడా మేము సిద్ధం.తాను చేసిన ఆరోపణలపై జగన్‌కు నమ్మకం ఉంటే ఈ సవాలును స్వీకరించాలి. లేదంటే, మానవ జాతి పరిణామ క్రమంలోనే జగన్ వంటి వ్యక్తి మరొకరు ఉండరని మేం భావించాల్సి ఉంటుంది.ఒళ్లంతా బురద పులుముకున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాను పూసుకున్న బురదను ఇతరులకు అంటించాలనుకుంటున్నారు. మానవ జాతిలో తనను మించిన ఉత్తమ పురుషుడు మరొకరు లేరని భ్రమిస్తున్న ఆయన, తనను వ్యతిరేకించే వారందరూ అవినీతిపరులని, హంతకులని చిత్రించే ప్రయత్నం కూడా చేస్తున్నారు. అయితే ఉగాది పంచాంగ శ్రవణంలో ఆయన పిలిపించుకున్న పండితుడు ఈ ఏడాది గ్రహబలం అనుకూలంగా లేదని చెప్పినట్టుగానే జగన్‌రెడ్డి గురువారంనాడు విలేకరుల సమావేశంలో చేసిన విన్యాసాలు ఆయనకే ఎదురు తగిలాయి. తన తాత రాజారెడ్డి హత్య, తండ్రి రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదాలను ప్రస్తావించడం ద్వారా జనం మరచిపోయిన విషయాలను ఆయన గుర్తుచేశారు. తమ కుటుంబంలో జరిగిన హత్యలతో పాటు కొన్ని దశాబ్దాలుగా తెలుగునాట జరిగిన అనేక హత్యల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని చెప్పే ప్రయత్నం చేయడం ద్వారా 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అనే సామెతను గుర్తుచేశారు. నిజానికి జగన్‌రెడ్డి తాత వైఎస్ రాజారెడ్డి గురించి ఈ తరానికి తెలియదు. ఆయనను ఎవరు.. ఎందుకు హత్య చేశారో కూడా తెలియదు. హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన రాజశేఖరరెడ్డిని మహా నేతగా భావిస్తున్న ఈ తరం వారికి ఆయనకు కూడా ఫ్యాక్షన్ నేపథ్యం ఉన్న సంగతి తెలియదు. ఇప్పుడు పాత విషయాలను ప్రస్తావించడం ద్వారా తండ్రీ తాతల నేపథ్యం గురించి ఈ తరం వారు తెలుసుకొనే పరిస్థితిని జగన్‌రెడ్డి కల్పించారు. వైసీపీ అంటే గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలి కాలంలో తరచుగా చురకలంటిస్తున్నారు. దీంతో జగన్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి హత్యా రాజకీయాలకు చంద్రబాబు పెట్టింది పేరు అని, తాను మంచోడు కనుకే తాత రాజారెడ్డిని చంపినవాళ్లు ప్రశాంతంగా బతకగలుగుతున్నారని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. అయితే రాజారెడ్డి వర్గీయులు చేసిన హత్యాయత్నం నుంచి ప్రాణాలతో బయటపడి ఆ తర్వాత తన వర్గీయులతో రాజారెడ్డిని చంపించిన పేర్ల పార్థసారథిరెడ్డి అప్పుడేం జరిగిందో కుండబద్దలు కొట్టారు.మొదట రాజారెడ్డి వర్గీయులు తనపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారని, ఆ సందర్భంగా తన శరీరంపై 26 కత్తిపోట్లు పడ్డాయని, తాను చనిపోయాననుకొని వదిలి వెళ్లిపోయారని ఆయన వివరించారు. అనంతరం తన వర్గీయులు రాజారెడ్డిపై దాడి చేసి చంపారని ఆయన జరిగింది జరిగినట్టుగా చెప్పుకొచ్చారు. వైఎస్ కుటుంబం వల్ల తన కుటుంబం ఆర్థికంగా చితికిపోయిందని కూడా ఆయన ఏకరువు పెట్టారు. పార్థసారథిరెడ్డిపై జరిగిన హత్యాయత్నం, ఆ తర్వాత జరిగిన రాజారెడ్డి హత్య ఫ్యాక్షన్ రాజకీయాలలో భాగమే! దాదాపు మూడు దశాబ్దాల క్రితం ఇవి జరిగాయి. అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నారు. ఇప్పుడు నేను అంత మంచివాడిని, ఇంత మంచివాడిని అని చెప్పుకొంటున్న జగన్మోహన్‌రెడ్డి అప్పట్లో తన తాత రాజారెడ్డిపై దాడి చేసిన వారిని చంపాలనుకున్నారు. ఈ విషయాన్ని వైఎస్ రాజశేఖరరెడ్డి స్వయంగా అప్పటి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అందరూ కాకాగా పిలుచుకొనే దివంగత వెంకటస్వామి వద్ద ప్రస్తావించారు. 'మా నాన్నను చంపినవాళ్లను చంపుతానని మా వాడు కత్తి పట్టుకొని తిరుగుతున్నాడు. జరగరానిది జరిగితే నా రాజకీయ జీవితం దెబ్బతింటుంది. ఏదైనా సలహా ఇవ్వండి' అని కాకాను రాజశేఖరరెడ్డి అప్పట్లో కోరారు. ఈ విషయాన్ని దివంగత వెంకటస్వామి ఓ సందర్భంలో నా వద్ద ప్రస్తావించారు. 'నీ కొడుకుని పులివెందుల పరిసరాల్లో ఉండనివ్వొద్దు' అని తాను రాజశేఖరరెడ్డికి సూచించినట్టు కాకా తెలిపారు. దీన్నిబట్టి జగన్‌రెడ్డి ఇప్పుడు చెప్పుకొంటున్నట్టుగా అంత మంచోడు కాదని స్పష్టమవుతోంది. తండ్రి రాజశేఖరరెడ్డి అడ్డుపడి ఉండకపోతే జగన్‌రెడ్డి చేతులకు కూడా రక్తం అంటి ఉండేదన్నమాట! కత్తి చేతబట్టినవాడు ఆ కత్తికే బలవుతాడు అని అంటారు. అప్పట్లో రెండు వర్గాలకు నాయకత్వం వహించిన రాజారెడ్డి, పార్థసారథిరెడ్డి ఫ్యాక్షన్ దాడులు జరిపించారు. రాజారెడ్డి మరణించగా, పార్థసారథిరెడ్డి ప్రాణాలు దక్కించుకున్నారు. ఇదంతా గతం. నిజానికి గురువారంనాడు ఏబీఎన్ డిబేట్‌లో పార్థసారథిరెడ్డి పాల్గొనే వరకు ఆయనే రాజారెడ్డిని చంపిన వారికి నాయకుడు అని ఈ తరానికి తెలియదు. రాజారెడ్డి హత్యా రాజకీయాలు చేసేవారన్న విషయం కూడా తెలియదు. ఇప్పుడు జగన్‌రెడ్డి పుణ్యమా అని వైఎస్ కుటుంబ నేర చరిత్ర గురించి తెలుసుకొనే అవకాశం ఈ తరానికి లభించింది. 2019--2024 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అమలైన 'రాజారెడ్డి రాజ్యాంగం' అంటే ఏమిటో ఇప్పుడు జనబాహుళ్యానికి మరింతగా అర్థమవుతోంది.

**పాపాలే.. శాపాలై!**

తన తండ్రి రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడంపై ఇప్పటికీ అనుమానాలు ఉన్నాయని జగన్‌రెడ్డి తాజాగా చెప్పడం ఈ మొత్తం ఎపిసోడ్‌లో హైలెట్! ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి తన తండ్రి రాజశేఖరరెడ్డి మరణంపై అనుమానాలు ఉన్నాయని ఒక్కసారి కూడా చెప్పలేదు. నాటి సంఘటనపై విచారణ జరిపించే ఆలోచనా చేయలేదు. రాజశేఖరరెడ్డి మరణం వల్ల ప్రజల్లో పెల్లుబికిన సానుభూతిని తన రాజకీయ పరమపద సోపానానికి వాడుకున్న జగన్‌రెడ్డి, అధికారంలోకి రాగానే అన్నీ మరచిపోయారు. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో రాజశేఖరరెడ్డి పేరు కూడా ప్రస్తావనకు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. రాజశేఖరరెడ్డి మరణం తర్వాత హెలికాప్టర్ ప్రమాదం వెనుక కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ హస్తం ఉందని కొంతకాలం, ఆ తర్వాత రిలయన్స్ అధినేత ముఖేశ్

## 'డిజిటల్ అరెస్టు'తో.. వృద్ధురాలి నుంచి రూ.24 కోట్లు లూటీ

మొదటిపేజీ తరువాయి

డిజిటల్ అరెస్ట్ పేరుతో ఓ వృద్ధురాలి నుంచి రూ.కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్లను బెంగళూరు సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. బాధితురాలి నుంచి ఇప్పటివరకు దాదాపు రూ.24 కోట్ల నగదును నేరగాళ్లు దోచుకున్నట్లు గుర్తించారు. సైబర్ కేటుగాళ్లకు చెల్లించేందుకు బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టేందుకు బాధితురాలు బ్యాంకుకు వెళ్లగా.. సిబ్బంది అనుమానించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ వ్యవహారం వెలుగుచూసింది.
బెంగళూరులోని శివాజీనగర్‌కు చెందిన ఓ వృద్ధురాలికి (74) ఇటీవల ఆస్తి విక్రయించడం ద్వారా భారీ మొత్తంలో నగదు సమకూరింది. ఈ విషయాన్ని పసిగట్టిన సైబర్ నేరగాళ్లు.. మనీలాండరింగ్ కేసు పెడతామంటూ ఆమెను బెదిరించడం మొదలుపెట్టారు. దీంతో భయాందోళనలకు గురైన ఆమె.. జనవరి నుంచి మే నెల మధ్య కాలంలో దాదాపు రూ.24 కోట్లను వారి ఖాతాలకు బదిలీ చేశారు.
షాపింగ్ కో హెల్పర్.. దిల్లీ స్టార్టప్‌పై నెట్టింట చర్చ
అక్కడితో ఆగని మోసగాళ్లు.. మరింత నగదు కోసం నేరగాళ్లు డిమాండ్ చేశారు. దీంతో తన వద్ద ఉన్న దాదాపు 1.3 కిలోల బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టేందుకు బాధితురాలు బ్యాంకుకు వెళ్లారు. అయితే, ఈ మధ్య ఆమె ఖాతా నుంచి భారీ మొత్తంలో నగదు లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన మేనేజర్.. అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన సైబర్ క్రైం పోలీసులు వృద్ధురాలిని విచారించారు.
భయంతో తొలుత అసలు విషయాన్ని దాచినప్పటికీ.. చివరకు 'డిజిటల్ అరెస్ట్' (ణఅస్త్రఘ్రిశ్రీ ౨ాతీతీవర్) గురించి ఆమె పోలీసులకు వివరించారు. వెంటనే కేసు నమోదు చేసుకున్న అధికారులు.. ఈ విషయాన్ని విదేశాల్లో ఉన్న బాధితురాలి కుటుంబీకులకు తెలియజేశారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించి ముమ్మర దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ముంబయి, అలహాబాద్, దిల్లీలకు చెందిన ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. దోచుకున్న నగదును దాదాపు 22 ఖాతాలకు బదిలీ చేసినట్లు గుర్తించారు. దాదాపు రూ.60లక్షలను ఫ్రీజ్ చేసిన అధికారులు.. మిగతా నగదు రికవరీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.
దీనిపై సమగ్ర విచారణ అనంతరం కలెక్టర్ శనివారం రాత్రి ఎస్సీ సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.
జిల్లా స్థాయి స్క్రూటినీ కమిటీ సిఫార్సు ఆధారంగా, ఏపీ షెడ్యూల్ కులాలు..షెడ్యూల్ తెగలు..వెనుకబడిన వర్గాల కుల ధ్రువీకరణ పత్రాల రెగ్యులేషన్ చట్టం 1993, సాంఘిక సంక్షేమ శాఖ జీవో నంబరు 58 ప్రకారం తన అధికారాలను ఉపయోగిస్తూ రద్దు చేసినట్లు వినోద్‌కుమార్ రాజపత్రంలో పేర్కొన్నారు. పాస్టర్ ఆనంద్‌కు పిట్టలవానిపాలెం తహసీల్దారు 2021 మే 15, 2022 అక్టోబరు 22, 2025 ఫిబ్రవరి 2న జారీ చేసిన ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు రద్దయ్యాయన్నారు.

## మొక్క జొన్న కొనుగోళ్లపై సీఎం కీలక నిర్ణయం: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

పొద్దుతిరుగుడు పంట 25 శాతానికి మించి కొనుగోలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు మంత్రి తుమ్మల ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లాల వారీగా మొజొన్న కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రైతుల ప్రయోజనాలే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తుమ్మల స్పష్టం చేశారు.

## కొనసాగుతున్న ఎండల తీవ్రత.. తూర్పుగోదావరి జిల్లాలో 48.3 డిగ్రీలు

మొదటిపేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత కొనసాగుతోంది. ఏపీలో అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 48.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 48.1, ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరంలో 47.3, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 17 జిల్లాల్లోని 174 మండలాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటాయి. రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు ఇలాంటి పరిస్థితులే ఉంటాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 మధ్య బయటకు రావద్దని.. వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.
తెలంగాణలో..
తెలంగాణలో అత్యధికంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం కుంచవెల్లిలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూర్‌లో 46.4, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 46.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

## వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్‌ను ఎన్నటికీ నమ్మలేం: ఉదయనిధి



డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. రాజకీయ లబ్ధి కోసం ఆ పార్టీ తమను వెన్నుపోటు పొడిచిందని దుయ్యబట్టారు. గత 20ఏళ్లుగా ఆ పార్టీ తమపై ఆధారపడి ఉందని.. ఈ రోజు అధికారం కోసం టీవీకేతో చేతులు కలిపిందని విమర్శించారు. ఈ విషయాన్ని ఎవరూ ఎప్పటికీ మర్చిపోవద్దని.. ఆ పార్టీ నేతలను భవిష్యత్తులో తమ దరిదాపుల్లోకి కూడా రానివ్వకూడదని సూచించారు. రాజకీయంగా తన ఉనికిని నిలుపుకోవడానికి కాంగ్రెస్ ఎంతటి దారుణానికి అయినా ఒడిగడుతుందని మరోసారి రుజువయ్యిందన్నారు.
దేశంలో భాజపా వరుస విజయాలకు ప్రధాని మోదీ, అమిత్ షాలే ప్రధాన కారణమని తాను ఇన్నాళ్లు భావించానని.. కానీ అది నిజం కాదని ఉదయనిధి అన్నారు. కాంగ్రెస్ నేతల అసమర్థత వల్లే ప్రజలు భాజపాకు పట్టం కడుతున్నారని.. అది ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. డీఎంకేతో పొత్తు వల్లే గతంలో కాంగ్రెస్‌కు రాజ్యసభ ఎంపీ, అసెంబ్లీ సీట్లు వచ్చాయన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా డీఎంకే కార్యకర్తల అవిశ్రాంత కృషి వల్లే ఆ పార్టీ ఐదు సీట్లు గెలుచుకోగలిగిందన్నారు. ఆ విశ్వాసం కూడా లేకుండా కాంగ్రెస్ నేతలు గెలిచిన వెంటనే అధికారం కోసం పరుగులు తీశారని మండిపడ్డారు. త్వరలోనే తమిళనాడు ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఎన్నికల్లో డీఎంకే (ఐవీఖ) పరాజయం నేపథ్యంలో అంతర్గత పార్టీ వ్యూహాల్లో దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు.

## ఆల్చిప్పల కోసం నదిలో దిగి..

మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో నది ప్రవాహం పెరగడంతో వారిలో ముగ్గురు కొట్టుకుపోయారు. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా మిగిలిన వారు కూడా ప్రవాహంలో కొట్టుకుపోయారు. వెంటనే స్థానిక జాలర్లు నదిలోకి దిగి ముగ్గురిని రక్షించారు. అప్పటికే మిగిలిన వారు గల్లంతయ్యారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలిసి నడుస్తాం: రూబియో

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని, త్వరలో ఆ దేశ బృందం భారత్‌కు రాబోతోందని విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ తెలిపారు. భారత్ పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగశాఖ మంత్రి రూబియోతో చర్చల అనంతరం.. దిల్లీలో సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. అమెరికాతో ఒప్పందంలోని కొన్ని అంశాలపై భారత్ అభ్యంతరం చెబుతోందన్నారు. 140 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలే తమకు ముఖ్యమన్నారు.
గల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించినట్లు రూబియో వెల్లడించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్- అమెరికా కలిసి నడుస్తాయన్నారు."భారత్, అమెరికా రెండూ ఉగ్రవాద బాధిత దేశాలే. ఈ రెండూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు. వ్యూహాత్మక భాగస్వాములు. భారత్‌లో పర్యటించడం గర్వంగా ఉంది" అని అమెరికా విదేశాంగ మంత్రి అన్నారు.
ప్రతి దేశంలో మూర్ఖులు ఉంటారు..
అమెరికా వలసదారులకు మిత్రదేశమని మార్కో రూబియో బలంగా చెప్పారు. అగ్రరాజ్యంలో భారతీయులపై వివక్ష చూపటాన్ని మూర్ఖుల చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రతి దేశంలో మూర్ఖులు ఉంటారని.. వారు దేశానికి ఉన్న విస్తృతమైన విధానాలకు ప్రాతినిధ్య వహించరని పేర్కొన్నారు. ఈ విషయంలో భారతీయుల ఆందోళనలను సీరియస్‌గా తీసుకొంటామని పేర్కొన్నారు. "వీటికి ఎలా స్పందించాలో అర్థం కావడంలేదు. కానీ, వీటిని తీవ్రంగా పరిగణిస్తాము" అని పేర్కొన్నారు. అమెరికా సమాజాన్ని , ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దడంలో భారతీయుల పాత్రను ఆయన కొనియాడారు. భారతీయులు అమెరికా ఆర్థిక వ్యవస్థకు 20 బిలియన్ డాలర్ల వరకు సమకూర్చిన విషయాన్ని తాను అంగీకరిస్తానని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ అంకె ఇంకా పెరగాలని ఆశిస్తున్నట్లు వెల్లడించారు.

## కాలినడకన తిరుమల చేరుకున్న రామ్మోహన్ నాయుడు దంపతులు



మొదటిపేజీ తరువాయి

తిరుమల: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు దంపతులు కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. కుమారుడు శివాన్ ఎర్రన్నాయుడి పుట్టువెంట్రుకల మొక్కు సందర్భంగా సతీమణి శ్రావ్యతో కలిసి శ్రీవారి దర్శనానికి వచ్చారు. అలిపిరి మెట్ల మార్గంలో ఉదయం 11 గంటలకు నడక ప్రారంభించిన రామ్మోహన్‌నాయుడు దంపతులు.. మధ్యాహ్నం 2 గంటలకు కొండపైకి చేరుకున్నారు. సతీమణితో కలిసి 1000మెట్లకు పైగా బొట్లు పెడుతూ రామ్మోహన్‌నాయుడు కొండపైకి వచ్చారు.
ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ నడకదారిలో వెళ్లే భక్తులకు తితిదే విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. తిరుమలలోని సదుపాయాలే కూటమి ప్రభుత్వ పనులకు ఉదాహరణ అని చెప్పారు. ఏపీలో సనాతన ధర్మవ్యాప్తికి, సంప్రదాయాల పరిరక్షణకు విశేష కృషి జరుగుతోందన్నారు. శ్రీవారిని రామ్మోహన్‌నాయుడు కుటుంబసభ్యులు సోమవారం దర్శించుకోనున్నారు.

## ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించవద్దు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్రంలో 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. 51 లక్షల టన్నుల ధాన్యం కొని రైతులకు చెల్లింపులు చేశామని చెప్పారు. ఈ ఒక్క ఏడాదిలోనే వరి రైతులకు రూ.45వేల కోట్లు చెల్లించామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు.
"తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా అధికారులు వ్యవహరించవద్దు. వర్షాలతో ధాన్యం తడిచినా కొనాల్సిందే. ఫీల్డ్‌లో 21 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయి.. వాటికి కొరత లేదు" అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.

## ప్రభుత్వ పథకాలపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం

మొదటిపేజీ తరువాయి

స్తంభాద్రి పట్టణాభివృద్ధి సంస్థ (సుడా), ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన ఛైర్మన్‌లుగా బాధ్యతలు చేపట్టిన పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖాదర్‌బాబాల అభినందన సభ ఆదివారం ఖమ్మం నగరంలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుంటే అదికాస్తా తమ కుటుంబానికే ప్రయోజనం చేకూరేలా కేసీఆర్ చేసుకున్నారని విమర్శించారు. మహిళలకు వడ్డీలేని రుణాలిస్తామని చెప్పిన భారాస ప్రభుత్వం మొండిచెయ్యి చూపిందన్నారు. కాంగ్రెస్ కండువా వేసుకొని గెలిచిన నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, కందాళ ఉపేందర్‌రెడ్డి, హరిప్రియలు తమతో మాట్లాడుతూనే అప్పటి అధికార పార్టీలోకి చేరారన్నారు. ఉన్నత స్థానంలో ఉన్నవారు పార్టీలు మారారు తప్ప జెండాలు మోసే కార్యకర్తలెవరూ తమను వీడలేదన్నారు. వారందరికి ప్రస్తుతం పార్టీలో, ప్రజా ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యాన్ని పేదలకు ఉచితంగా అందిస్తున్నామని, గృహజ్యోతి పథకం కింద 53 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించనున్నట్టు వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మక్కలు కొనుగోలు చేస్తున్నట్టు, రైతులు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరకు కొనుగోలు చేస్తామన్నారు. రైతుల సమస్యలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎప్పటికప్పుడు మంత్రిమండలి సమావేశాల్లో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని గుర్తుచేశారు. ఇదీ మన అభివృద్ధి అని ప్రతి ఒక్కరూ చెప్పుకొనేలా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్టు వివరించారు. మహిళా సంఘాలకు ఏటా రూ.20వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, దీన్ని రూ.లక్ష కోట్ల వరకు పెంచుతామని భట్టి హామీ ఇచ్చారు.

# ఏకగ్రీవంగా.నూతన కమిటీ ఎన్నిక .

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**

తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్యఆదేశాల మేరకు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం పరిశీలకుడిగా విచ్చేసి ఆయన ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఎన్నికలకు, ఎన్నికల అధికారిగా మక్తల్ సీనియర్ అడ్వకేట్ సూర్య ప్రకాష్ ఎన్నికలను నిర్వహించగా, సమావేశానికి హాజరైన 42 మంది సభ్యులు జిల్లా నూతన బాడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బి .గోపాలం, ఉపాధ్యక్షులుగా జి. శివకుమార్, విష్ణువర్ధన్ పిడి, బి .నరేష్ గౌడ్, డి .మీనా కుమారి పి ఈ టి, కోస్గి విష్ణువర్ధన్ రెడ్డి, గుడిసె నరసింహ, సంయుక్త కార్యదర్శులుగా రామ్మోహన్ గౌడ్, జి .బాల్రెడ్డి, రేణుక పిడి,



పరశురాం, బాలు అంబిక,కావలి ప్రవీణ్, జాజాపూర్ కృష్ణ, వెంకటేష్. కోశాధికారిగా శివప్రసాద్, నిర్వహణ కార్యదర్శిగా ఎస్. రమేష్ కుమార్ పి ఈ టి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా డి. సమరసింహారెడ్డి,బి. దామోదర్ పీఈటి, చంద్రకళ పి ఈ టి, ఏ. లక్ష్మీనారాయణ, నీలి గిరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అబ్జర్వర్ బి.గోపాలం, ఎన్నికల అధికారి సూర్యప్రకాష్ అడ్వకేట్, ఎన్నికైన నూతన బాడీ ద్వారా ప్రమాణం చేయించి ,వారిని అభినందించి, ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ గత 2002 నుండి ఈనాటి వరకు మన నారాయణపేట జిల్లా నుండి బాల బాలికలు రాష్ట్రస్థాయిలో 364 మంది, 86 మంది జాతీయస్థాయిలో, నలుగురు అంతర్జాతీయ స్థాయిలో, షూటింగ్ బాల్ క్రీడల్లో ఆడారని, జాతీయస్థాయిలో 14 గోల్డ్ మెడల్స్ ,16 సిల్వర్ మెడల్స్, 12 బ్రాంజ్ మెడల్స్ సాధించారని బి గోపాలం తెలిపారు. నూతన అధ్యక్షుడు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం రావడం చాలా సంతోషకరమైన విషయమని, క్రీడల వలన మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, సమాజంలో గౌరవం, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, గ్రామీణ ప్రాంతాలలోని స్టామినా కలిగిన క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలకు పంపిస్తామని ఆయన తెలిపారు.

# ఎంజేపివిసి ఆధ్వర్యంలో మక్తల్ అసెంబ్లీ పరిధిలో వేసవి కాలం శిక్షణ శిబిరం

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**

ఎంజేపివిసి ఆధ్వర్యంలో మక్తల్ అసెంబ్లీ పరిధిలో గీతం హై స్కూల్ లో కృష్ణ మగానుర్ మక్తల్ ఉట్కూర్ నర్వ మండలంలలో ఆసక్తి గలవారికి వేసవి కాలం శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నాం అని ఎంజేపివిసి వ్యవస్థపాక అధ్యక్షులు కెవి నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు
మంగళవారం 26/5/2026 నుండి ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభం అని ఈ కార్యక్రమంలో
పాటలు ఎలా రాయాలి నేర్పించడం
పాటలు ఎలా పాడాలి నేర్పించడం
కవితలు ఎలా రాయాలి నేర్పించడం



స్టేజ్ పై ఎలా మాట్లాడాలి నేర్పించడం
స్వచ్ఛమైన రైటింగ్ నేర్పించడం
సోసియల్ మీడియా పై అవగాహనా
మోటివేషన్ శిక్షణ
నిలువు రాళ్ళను సందర్శించి వాటి యొక్క చరిత్ర తెలుసుకోవడం వంటి అంశాల పైశిక్షణ కార్యక్రమం ఉంటుంది అని ఈ శిక్షణకు అందరు పాల్గొనవచ్చు అని తెలిపారు ఈ శిక్షణలో మంచి ప్రతిభను కనబరిచిన వారికి ఆకర్షనియమైన బహుమతులు ఇవ్వడం జరుగుతుంది కావున మక్తల్ అసెంబ్లీ పరిధిలో కృష్ణ మగానుర్ మక్తల్ ఉట్కూర్ నర్వ మండలలో ఉన్న ప్రతిభ వంతులు వెంటనే మీ పేరును ఈ నంబర్ కు ఫోన్ చేసి నమోదు చేసుకోగలరు 9393203075అని ఎంజేపివిసి వ్యవస్థపాక అధ్యక్షులు కెవి నరసింహ తెలిపారు

# జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్--సీజన్ 2 ఘన ముగింపు.

## విజేతలకు బహుమతులు అందజేసిన టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.

**సంగారెడ్డి, మే 24,మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో వారం రోజులుగా కొనసాగిన “జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్--సీజన్ 2” ఘనంగా ముగిసింది. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది.

ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మలా జగ్గారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టు విజేతగా నిలిచి రూ.1 లక్ష నగదు బహుమతిని కైవసం చేసుకోగా, రన్నరప్‌గా నిలిచిన నిరంజన్--11 పటాన్‌చెరు జట్టుకు రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు.

అదేవిధంగా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన




క్రీడాకారులకు బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విభాగాల్లో ప్రత్యేక నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. కౌన్సిలర్ ఫైజ్ బావజీర్ పర్యవేక్షణలో, నిర్వాహకులు సర్ఫరాజ్, అజర్, ఫహీం, యబా, ఇమ్రాన్ సమన్వయంతో పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

### “క్రీడలు యువతకు క్రమశిక్షణ నేర్పిస్తాయి”

ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు--ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని పేర్కొన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, సమయపాలన



వంటి విలువలు క్రీడల ద్వారా అలవడతాయని ఆమె అన్నారు.

### (ఇండోర్ స్టేడియానికి రూ.10 కోట్లు)

సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి జగ్గారెడ్డి సహకారంతో రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు నిర్మలా జగ్గారెడ్డి వెల్లడించారు. త్వరలోనే రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ హాఫీజ్ షేక్ షఫీ, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులు...ప్రతిభకు నిలయాలు...

## జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ రవీందర్

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**

పదవ తరగతి ఫలితాల్లో
పాఠశాల టాపర్లకు తపస్ సత్కారం మక్తల్ మండలంలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ శాఖ మండల అధ్యక్షుడు నర్సిములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి అమిరుద్దీన్ , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ,రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ బడుల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ ప్రతిభకు నిలయాలుగా మారుతున్నాయని అన్నారు.బడుల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎన్ని అవరోధాలు ఉన్న ఎదుర్కొని విజయం సాధిస్తారని అన్నారు. ప్రభుత్వ బడి పిల్లలు- ప్రతిభ గల



పిడుగులని పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చదివించాలని కోరారు. టాపర్లకు సత్కారం. ఫలితాల్లో మండలంలోని ప్రతి పాఠశాల నుండి టాపర్గా నిలిచిన విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు జ్ఞాపికలు అందించి శాలువాతో సన్మానించారు. విద్యార్థులకు చక్కని ప్రోత్సహించి అందించి100% రిజల్ట్ సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగార్జున, భీంరెడ్డి, వెంకట్ రాములు,గుడిగండ్ల



ప్రధానోపాధ్యాయులు గురుపాధయ్య,గురుకుల ప్రిన్సిపాల్ రాములు, మిస్కిన్ శ్రీనివాస్,రాజ్ గోపాల్, నరేంద్ర చారీ ప్రధాన కార్యదర్శి రాకేష్, సహా కార్యదర్శి రాజంజనేయులు,కోశాధికారి అనిల్ రెడ్డి, కాంప్లెక్స్ కన్వీనర్లు రవీందర్ రెడ్డి, జగదీశ్, మహిళ ఉపాధ్యక్షులు వీణ,మండల కార్యదర్శులు వెంకటేష్, నర్సింహా, రామ్ భగత్, నర్సిములు ,.చిట్యాల నర్సిములు,నరేష్,కృష్ణ,మక్తల్ మండలం లోని పదవ తరగతి టాపర్ విద్యార్థులు, వారి తల్లి దండ్రులు ..తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం పంటల ప్రణాళికలను ప్రకటించాలి....

## రైతు ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్...

**మన మహతిని ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు.**

మండలం.ప్రభుత్వం వానాకాలం పంటల ప్రణాళికను వెంటనే ప్రకటించాలని రైతు ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన



స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ఏ పంటలు సాగు చేయాలో ముందస్తుగా ప్రకటించి అందుకు తగ్గట్లుగా రైతు సోదరులకు విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ సమావేశంలో రైతులు రాజా గౌడ్,కేబీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

**శేర్లింగంపల్లి మన మహతి న్యూస్ మే 24:**
రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ మహాసభలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ,చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ భీమ్ భరత్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ సోదరీమణులతో కలిసి పాల్గొన్నారు.






శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్మాట్లాడుతూ “మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ,మహిళల ఆర్థిక, సామాజిక,రాజకీయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని,మహిళల శక్తి దేశ ప్రగతికి పునాది అని నమ్ముతూ,మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.మహిళ ఒక కుటుంబానికి మాత్రమే కాదు,సమాజ నిర్మాణానికి కూడా మూలస్తంభమనే భావనతో కాంగ్రెస్ పార్టీ మహిళలకు సమాన హక్కులు,గౌరవం,అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని,మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలిచి నాయకత్వం వహించేలా ప్రోత్సహించడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అని అన్నారు.మహిళ సాధికారత అంటే కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాదు... మహిళలకు ఆత్మవిశ్వాసం,ఆర్థిక స్వావలంబన,సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించడం అని,ఈ లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ,ఉపాధి,విద్యా అవకాశాలను అందిస్తోందని తెలిపారు,మహిళ శక్తి బలపడితే కుటుంబం బలపడుతుంది,కుటుంబం బలపడితే సమాజం అభివృద్ధి చెందుతుంది అనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని వివరించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మొక్కల బహూకరణ

**పాల్వంచ, మే 24, మన మహతి న్యూస్**
పాల్వంచ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఎస్‌సీ సమ్మర్ క్యాంప్ కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు జి. భద్రు కు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని ఆంగ్ల ఉపాధ్యాయులు బాలు నాయక్ మొక్కలను బహుకరించారు.
పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, “బోకేలు వద్దు.. మొక్కలే ముద్దు” అనే నినాదంతో విరివిగా మొక్కలను పంపిణీ చేస్తున్న ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్‌ను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఐఎంఎస్ తెలంగాణ బదిలీలపై వివాదం.

## నిబంధనలను పక్కనపెట్టి బదిలీలు జరిగాయంటూ ఉద్యోగుల ఆరోపణలు

**సంగారెడ్డి, మే 24,మన మహతి న్యూస్ :**
తెలంగాణ రాష్ట్రంలోని ఐఎంఎస్ తెలంగాణ (ఇన్సూరెన్సు మెడికల్ సర్వీసెస్ తెలంగాణ ) శాఖలో ఇటీవల చేపడుతున్న బదిలీలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ప్రభుత్వ జీవోలు, సేవా నియమాలు మరియు ట్రాన్స్ఫర్ మార్గదర్శకాలను పక్కనపెట్టి అస్తవ్యస్తంగా బదిలీలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు దారితీశాయి.
ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో వాస్తవానికి సేవలు చేయని కొంతమందిని అక్కడ పనిచేసినట్లుగా చూపించి ట్రాన్స్ఫర్ ప్రయోజనాలు కల్పిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో రికార్డుల మార్పులు, అర్హతలలో అసంగతతలు ఉన్నాయనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగ వర్గాల ఆరోపణల ప్రకారం, ఫ్యామిలీ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ కాంతి సాగర్ ఆధ్వర్యంలో కొన్ని బదిలీలు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని చెబుతున్నారు. సీనియారిటీ, సర్వీస్ అర్హతలు మరియు పారదర్శక విధానాలను పట్టించుకోకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారనే అభిప్రాయం ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది.
ఈ అంశంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న ఉద్యోగులకు సరైన స్పందన లేకపోవడం, సంబంధిత అధికారుల మౌనం మరింత అనుమానాలకు తావిస్తోందని సిబ్బంది వర్గాలు అంటున్నాయి. అక్రమాలపై స్వతంత్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు మరియు సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.
శాఖలో పారదర్శకత, సమానత్వం మరియు ప్రభుత్వ నిబంధనల అమలుపై స్పష్టత తీసుకురావాలని ఉద్యోగ వర్గాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

# మక్తల్. లో అక్రమ పశువుల రవాణాపై పోలీసుల తనిఖీలు

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**

బక్రీద్ నేపథ్యంలో అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మక్తల్ సీఐ రామ్లాల్ తెలిపారు. ఆదివారం మక్తల్ మండల కేంద్రంలోని వారాంతపు పశువుల సంతను సీఐ రామ్. లాల్ , ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంతలో విక్రయానికి తీసుకువచ్చిన పశువులు, రవాణా విధానాలు, సంబంధిత పత్రాలను పరిశీలించారు.



# కెసిఆర్ మోసం చేశాడు.. మేం న్యాయం చేస్తాం. మంత్రివర్యులు వాకిటి శ్రీహరి.

## పాలమూరు ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తాం.

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**

ఎమ్మెల్యే శంకర్ కృషితోనే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు నిధులు.
భూసేకరణ వెంటనే మొదలవుతుంది..
గత ప్రభుత్వం పూర్తిగా ద్రోహం చేసింది.
రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ వాకిటి శ్రీహరి.
షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం



పాలమూరు ప్రాజెక్టు పేరు చెప్పి రెండుసార్లు ఘనవిజయం సాధించి తరువాత మాట తప్పి కెసిఆర్ పాలమూరు ప్రజలకు ద్రోహం చేశాడు.. కానీ పాలమూరు బిడ్డగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరుకు న్యాయం చేస్తాడు.. పాలమూరు ప్రాజెక్టును వెంటనే పూర్తి చేస్తాం.. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కలను సాకారం చేస్తాం.. అని రాష్ట్ర క్రీడలు, పాడి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయకపోతే ఏ నాయకుడైనా జీవితంలో ఏదో ఒకటి కోల్పోయినట్లే అని స్పష్టం చేశారు. కెసిఆర్ కు అడ్రస్ లేకపోయినా పాలమూరు జిల్లాలో ప్రాజెక్టు పూర్తి చేస్తాడని నమ్మి గెలిపించారని, కానీ కేవలం తమ అవినీతి కోసం ఈ ప్రాజెక్టును వాడుతున్నారని ఆరోపించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 21 స్టేజీలు నీళ్లు దిగుమతి చేసుకుంటామంటూ కేవలం 18 స్టేజీలకు పరిమితం చేశారని, 58 వేల కోట్లు మంజూరు అయితే కేవలం 28 వేల కోట్లు మాత్రమే ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు చేశారని విమర్శించారు. ప్రజా సంక్షేమం విషయంలో ఎవరు తప్పు చేసినా ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉంటుందని, చివరికి తాము తప్పు చేసిన ప్రశ్నించాలని గుర్తు చేశారు. పాలమూరు ప్రాజెక్టు విషయంలో శంకర్ తో కలిసి సీఎంను కలవడం, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కలవడం, అనుకున్నది సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. బోర్లు వేసిన చుక్క నీరు రాని స్థితిలో ఉన్న పాలమూరుకు ప్రాజెక్టు అవసరం ఎంతగానో ఉందని అన్నారు. ప్రస్తుతం రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో కలెక్టరేట్లలో సమావేశాల అనంతరం చర్చించి ప్రాజెక్టు విషయంలో ముందడుగు వేస్తామని స్పష్టం చేశారు. భూసేకరణ నిర్వహించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ విషయంలో వీర్లపల్లి శంకర్ పట్టుదలతో ఉన్నాడని, సీఎం కూడా దీనిని వదిలిపెట్టడని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతి లేకుండా, భూసేకరణ లేకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి నిధులు దుర్వినియోగం చేశారని గత ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు.కాళేశ్వరం కోట్లు ఖర్చుపెట్టిన గత ప్రభుత్వం పాలమూరును ఎందుకు విస్మరించిందో యువత ప్రశ్నించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.

### జనగణనతో కొత్త వెలుగు..

జనగణన, కులగణన కార్యక్రమాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రజల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే పింకు మీడియా తమపై దుష్ప్రచారాలు చేస్తుందని, ఇలాంటివి నమ్మవద్దని శిక్షించారు. గతంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగిందని, ఈవిడత ప్రతి నియోజకవర్గానికి మరో రెండు వేల ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బస్వం, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందమోహన్, చెంది తిరుపతి రెడ్డి, పి.రఘు, కృష్ణారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# డ్వాక్రా మహిళల పేరుతో జరిగిన కోట్ల రూపాయల మోసంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ఎంసిపిఐ(యు)పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గొల్లపూడి ప్రసాద్!

**మన మహతిప్రతినిధి:భ్రమరాంబ**
**ఇబ్రహీంపట్నం న్యూస్ మే 25**

జిల్లాలో డ్వాక్రా మహిళల పేరుతో వెలుగులోకి వస్తున్న కోట్ల రూపాయల ఆర్థిక అక్రమాలు, నకిలీ గ్రూపులు సృష్టించి బ్యాంకులను మోసం చేయడం, అమాయక మహిళలను అప్పుల ఊబిలోకి నెట్టడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని కామ్రేడ్ గొల్లపూడి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.

పత్రికల్లో వెలువడిన కథనాల ప్రకారం నకిలీ గ్రూపుల ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడం,డ్వాక్రా మహిళల పేర్లను దుర్వినియోగం చేయడం,కోట్ల రూపాయల మేర మోసాలు జరగడం అత్యంత దురదృష్టకరమన్నారు.చిలుకూరు ప్రాంతంలో రూ.11 లక్షలు, ముచ్చినపల్లిలో రూ.19 లక్షలు వంటి లావాదేవీలు బయటకు రావడం ఈ వ్యవహారం ఎంత లోతుగా ఉందో చూపిస్తోందని,




స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఏర్పాటైనవని,కానీ కొందరు దళారులు,రాజకీయ అండదండలతో ఉన్న మోసగాళ్లు వాటిని అవినీతికి వేదికగా మార్చుకొని మోసాలు చేస్తున్నారని అన్నారు.

పేద మహిళల జీవితాలతో చెలగాటమాడే ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించకపోతే ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం దెబ్బతింటుందని,

ఈ మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ లేదా ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటి) ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళల పేరుతో రుణాలు తీసుకున్న వారిని,నకిలీ గ్రూపులు సృష్టించిన అసలు సూత్రధారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన కామ్రేడ్ గొల్లపూడి ప్రసాద్ అలాగే బ్యాంకు అధికారులు,సంబంధిత శాఖల అధికారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ జరపాలన్నారు.

అలాగే మోసానికి గురైన మహిళలకు రక్షణ కల్పించి,వారి పేర్లపై నమోదైన అక్రమ రుణాలను రద్దు చేయాలన్నారు.

ఈ కేసులో రాజకీయ అండదండలు ఉన్నాయా అనే అంశాన్ని ప్రభుత్వం ప్రజలకు స్పష్టం చేయాలని,

ప్రజల సొమ్మును దోచుకునే అవినీతి శక్తులను వదిలిపెట్టకూడదని,పేద మహిళల భవిష్యత్తుతో ఆటలాడే వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐయు పార్టీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు.

# తిరువూరు పట్నంలో నీ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల దాహం కేకలు - మండు వ్యాసములో గుక్కడ మంచినీళ్లు కోసం అల్లాడుతున్న ప్రయాణికులు

## దాతలు అందజేసిన మినరల్ వాటర్ ప్లాంట్ లో వాటర్ రాని వైనం!




**మన మహతిప్రతినిధి:భ్రమరాంబ**
**తిరువూరు న్యూస్,మే. 25**

తిరువూరు పట్టణం లోని ఆర్టిసి బస్టాండ్ లో ప్రయాణికుల దాహం కేకలు.
మండు వేసవిలో గుక్కెడు మంచినీళ్ల కోసం అల్లాడుతున్న ప్రయాణికులు.
తిరువూరు విశ్రాంత ఆర్టిసి ఉద్యోగి కుటుంబ సభ్యులు దాతృత్వంతో అందచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ లో వాటర్ రాని వైనం.

అధికారులు పర్యవేక్షణ లేకపోవటం తో దాతలు వితరణ గా అందించిన వాటర్ ప్లాంట్ సైతం సక్రమంగా వినియోగించుకోలేక పోతున్నామని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.వృద్ధులు,చిన్న పిల్లలు మహిళలు గుక్కెడు మంచినీళ్ళ కోసం దుకాణాల వద్దకు పరుగులు తీస్తున్న దుస్థితి.నిప్పుల కొలిమిని తలపిస్తున్న వేసవిలో కనీసం ప్రయాణికులకు మంచినీటిని అందించలేని ఆర్టిసి అధికారులు తీరు ప్రకటనలు ఘనం చేతలు శూన్యం అంటూ మండి పడుతున్న ప్రయాణికులు.ఇటీవల ఆర్టీఓ ఏ.కుమార్ బస్టాండ్ ను సందర్శించి ప్రయాణికులకు కనీస సౌకర్యాలు,సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు ఇచ్చినా . చర్యలు తాత్కాలికంగా మారిన దుస్థితి.ఒక పక్క తిరువూరు లో గతంలో ఎన్నడూ ఊహించని అధిక ఉష్ణోగ్రతలు తో జనం ఉక్కిరి,బిక్కిరి అవుతున్న ఆందోళన కర పరిస్థితుల్లో ఎప్పుడూ వస్తాయో తెలియని బస్ ల కోసం వేచి చూసే ప్రయాణికులు గొంతు తడి చేసు కునేందుకు కనీస సౌకర్యం అయిన మంచి నీరు అందించి ఆదుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఖమ్మంలో డీలిమిటేషన్‌పై గర్జన -- "కుల, రాజకీయ విభజనలు వద్దు, ప్రజల అభీష్టమే ముఖ్యం"

**ఖమ్మం జూమ్ ఇన్ జర్నలిస్ట్ న్యూస్ మే 24:**




ఖమ్మం జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన రాజకీయ, కుల ప్రాతిపదికన కాకుండా ప్రజల ప్రయోజనాలు, భౌగోళిక అనుసంధానం ఆధారంగానే జరగాలని బంజారా భవన్‌లో ఆదివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం



ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. రాష్ట్ర గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భూక్య శోభన్ నాయక్ అధ్యక్షతన వివిధ ప్రజా సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రజాభిప్రాయం లేకుండా ఏకపక్షంగా డీలిమిటేషన్ చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వక్తలు హెచ్చరించారు. "సమీప మండలాలను కలిపి సహజ నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలి. రహదారి అనుసంధానం, జనాభా పెరుగుదల, ప్రజాప్రతినిధి అందుబాటులో ఉండేలా శాస్త్రీయ పద్ధతిలో పునర్విభజన చేపట్టాలి. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రజలను విడదీసే ప్రయత్నాలు సహించం" అని తీర్మానించారు.

"2 గంటల రూల్" డిమాండ్ ప్రజాప్రతినిధి 2 గంటల్లో నియోజకవర్గం అంతా తిరిగేలా పరిపాలనా సౌలభ్యంతో మండలాలను కలపాలని, ముసాయిదా ప్రకటించే ముందు గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయం తీసుకోవాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. "డీలిమిటేషన్ ప్రజల కోసమే కానీ, నాయకుల కోసం కాదు" అని భూక్య శోభన్ నాయక్ వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకంగా, న్యాయబద్ధంగా పునర్విభజన చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.


ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జరుపల భీముడు నాయక్, ప్రధాన కార్యదర్శి బస్కి నాయక్, జిల్లా అధ్యక్షులు ధరావత్ రామ్మూర్తి నాయక్, కిషన్ నాయక్, బానోతు వీరు నాయక్, భూక్య రాంబాబు, నెహ్రూ నాయక్, మోతిలాల్ నాయక్, బానోతు తారాబాయి, విద్యార్థి నాయకుడు సాయి నాయక్, మంగీలాల్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..!

## ప్రజావాణి ఫిర్యాదును పట్టించుకోని మున్సిపల్ అధికారులు

## అక్రమ షెడ్ నిర్మాణంపై వారం రోజులైనా చర్యలు శూన్యం

**సంగారెడ్డి, మే 24, మన మహతి న్యూస్:**


తేది 18-5-2026.
శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్
సంగారెడ్డి జిల్లా కేంద్రం సంగారెడ్డి గారికి.

సంగారెడ్డి పట్టణ మున్సిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి వెలుగులోకి వచ్చింది. జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కింది స్థాయి అధికారులు వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

సంగారెడ్డి పట్టణంలోని 33వ వార్డు పరిధిలోని సర్వే కాలనీలో ఓపెన్ ప్లేస్‌లో అక్రమంగా షెడ్ నిర్మాణం జరుగుతోందని స్థానికులు గత వారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతోందని పేర్కొంటూ వెంటనే నిర్మాణాన్ని నిలిపివేసి స్థలాన్ని పరిశీలించాలని వారు కోరారు.

అయితే ఫిర్యాదు చేసి వారం రోజులు గడిచినా మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు ఆ ప్రాంతాన్నిసందర్శించకపోవడం స్థానికుల్లో ఆగ్రహానికి దారితీసింది. ఫిర్యాదు అనంతరం అధికారులు స్పందిస్తారని ఆశించిన కాలనీ వాసులకు నిరాశే మిగిలిందని వారు వాపోతున్నారు.

ఈ విషయమై మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించగా "టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలిస్తారు" అని చెప్పినట్లు స్థానికులు తెలిపారు. అయితే టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు.

ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ఫిర్యాదులు ఫైళ్లకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాల విషయంలో అధికారులు సమయానికి స్పందించకపోతే భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలకు అవకాశం ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడం పట్ల కాలనీ వాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్థలాన్ని పరిశీలించి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

మరోవైపు ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీల పరిష్కారంపై సమర్థవంతమైన మానిటరింగ్ లేకపోవడమే ఇలాంటి పరిస్థితులకు కారణమని ప్రజలు పేర్కొంటున్నారు.

# తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి భారీగా తరలివచ్చిన జన సైనికులు





**మన మహతిప్రతినిధి:భ్రమరాంబ**
**తిరువూరు న్యూస్,మే.25**

తిరువూరు నియోజవర్గ జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి భారీగా తరలివచ్చిన జనసైనికులుఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను కు మరియు జనసేన పార్టీ నాయకులకు వీరు మహిళలకు బైపాస్ రోడ్డు అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర ఘన స్వాగతం పలికిన జనసైనికులు.వినాయక దేవస్థానం ప్రత్యేక పూజలు నిర్వహించిన సామినేని ఉదయభాను అక్కల గాంధీ రావి సౌజన్య బోలియశెట్టి శ్రీకాంత్ మనుబోలు శ్రీనివాసరావు.అనంతరం భారీ ర్యాలీ గా నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి బయలుదేరారు.భారీగా తరలివచ్చిన జన సైనికులు సైనికులు. పూర్తి వివరాలు మరో సంచికలో

# ప్రయాణికుల భద్రతకు హైటెక్ రక్షణ కవచం..

## టీజీఆర్టీసీ బస్సుల్లో నిఘా నేత్రాలు!

- ప్రయాణికుల రక్షణకు ఎండీ నాగిరెడ్డి వినూత్న శ్రీకారం
- 'బస్సులో భరోసా' పేరిట ఆదిలాబాద్‌లో పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం

ప్రజల ప్రయాణానికి భద్రత, నమ్మకానికి ప్రతీకగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
ప్రయాణికుల రక్షణ కోసం మరో విప్లవాత్మక నిర్ణయంతో ముందుకొచ్చింది... ప్రమాదాలు, చోరీలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేసేందుకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) నాగిరెడ్డి సరికొత్త వ్యూహాన్ని అమలులోకి తెచ్చారు. ప్రయాణికులు ఎలాంటి భయాందోళనలు లేకుండా, ప్రశాంతమైన వాతావరణంలో తమ గమ్యస్థానాలకు చేరుకునేలా చూసేందుకు బస్సుల్లో అత్యాధునిక సీసీ కెమెరాల నిఘా వ్యవస్థ ఏర్పాటుకు ఆయన శ్రీకారం చుట్టారు. పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ "బస్సులో భరోసా" పేరిట రూపొందించిన ఈ సరికొత్త హైటెక్ భద్రతా ప్రాజెక్టును తొలి దశలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రయోగాత్మకంగా ప్రారంభించారు.

## నాగార్జున ఎమోషనల్: డిస్ట్రిబ్యూటర్ 'నెల్లూరు' హరి

## కన్నుమూత.. అక్కినేని ఫ్యామిలీ బలమైన అండను కోల్పోయింది



తెలుగు సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ (పంపిణీదారుడు), ఎగ్జిబిటర్, నిర్మాత 'నెల్లూరు' హరి అలియాస్ గుజ్జలపూడి హరికుమార్ (46) కన్నుమూశారు. ఆదివారం (మే 24, 2026) ఉదయం గుండెపోటుతో ఆయన తుదిశ్వాస విడిచారు. కేవలం 46 ఏళ్ల వయసులోనే హఠాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందడం కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టింది. దాదాపు రెండు దశాబ్దాలుగా పంపిణీ రంగంలో కీలక పాత్ర పోషించిన హరి ఆకస్మిక మరణం సినీ వర్గాలను సైతం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

హరి పిక్చర్స్ ద్వారా ఎన్నో హిట్ చిత్రాలను హరికుమార్ పంపిణీ చేశారు. 2025లో 'సంక్రాంతికి వస్తున్నాం' సహా పలు సక్సెస్ ఫుల్ సినిమాల వెనుక కీలక పాత్ర పోషించారు. 2006లో రామ్ నటించిన 'దేవదాస్' సినిమాను తమిళనాడులో విడుదల చేసి వరుస సినిమాలను పంపిణీ చేసి సక్సెస్ అయ్యాడు. ఈ క్రమంలోనే హరి గత 20 ఏళ్లలో వందలాది చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. టాలీవుడ్‌లోని అగ్ర నిర్మాణ సంస్థలైన అన్నపూర్ణ స్టూడియోస్, శ్రేష్ఠ మూవీస్, వైజయంతీ మూవీస్, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ల నుంచి వచ్చిన పలు భారీ చిత్రాలను నెల్లూరు ప్రాంతంలో పంపిణీ చేస్తూ హరి ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ఈ క్రమంలోనే హరి మృతిపై సినీ స్టార్స్, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

హరి మరణవార్త వినగానే అక్కినేని నాగార్జున తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆయనతో తనకు ఉన్న 25 ఏళ్ల సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియా వేదికగా భావోద్వేగ పోస్ట్ పెట్టారు.

"గుజ్జలపూడి హరికుమార్ మరణ వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి, విషాదానికి గురిచేసింది. మా పరిచయం 25 ఏళ్లకు పైగా ఉంది. అక్కినేని కుటుంబానికి ఆయన ఎప్పుడూ ఓ అండగా నిలిచారు. మా జీవితాల్లో ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. తెలుగు సినీ పరిశ్రమ ఒక గొప్ప డిస్ట్రిబ్యూటర్‌ను, అద్భుతమైన మనసున్న వ్యక్తిని కోల్పోయింది. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను" అంటూ నాగార్జున సంతాపం వ్యక్తం చేశారు.

## అది ఏమాత్రం మంచిది కాదు..

## ఎడ్యుకేషన్ సిస్టమ్‌పై పూరి మ్యూజింగ్స్



మార్కులకే ప్రాధాన్యమిస్తూ విద్యార్థులను కాంపిటేషన్ మోడ్‌లో ఉంచడం ఏమాత్రం మంచిది కాదని ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ పేర్కొన్నారు. పాఠశాల, కళాశాలల్లో సబ్జెక్టుల కన్నా ముందు జీవితం గురించి నేర్పాలని అభిప్రాయపడ్డారు. 'ఫ్యూచర్ ఎడ్యుకేషన్' పేరిట 'పూరి మ్యూజింగ్స్'లో విద్యావ్యవస్థపై మాట్లాడారు.

"నేటి మోడ్రన్ స్కూళ్లు పిల్లలకు అపారమైన జ్ఞానాన్ని అందిస్తున్నాయి. అయితే ఆ నాలెడ్జ్ విద్యార్థులను బలమైన వ్యక్తులుగా (మానసికంగా) తయారు చేసేందుకు ఉపయోగపడదు. ఇంటి పనులు ఎలా చేసుకోవాలన్నది ఎల్‌కేజీ నుంచే నేర్పాలి. శుభ్రత గురించి చెప్పాలి. ఐదేళ్లకే సమయపాలన, నిజాయతీ అంటే ఏంటో వివరించాలి. ప్రతి విద్యార్థికీ క్రమశిక్షణను నూరిపోయాలి. కుకింగ్ క్లాసెస్ కూడా ఉండాలి. వ్యాయామం, ఆటలు తప్పనిసరి చేయాలి. డిజిటల్ డిసిప్లిన్ గురించి చెప్పాలి.

ఇప్పటి స్కూళ్లన్నీ పరీక్షలు, మార్కులు, కంఠస్తం చేయడంపై దృష్టి పెడుతున్నాయి. ఫిజిక్స్, కెమిస్ట్రీ కన్నా ముందు సెల్ఫ్ కంట్రోల్, టైమ్ మేనేజ్‌మెంట్, ఎమోషనల్ బ్యాలెన్స్ లాంటి వాటిపై పాఠాలుండాలి. ఇవే వారికి జీవితంలో ఉపయోగపడతాయి. వారానికోసారి విద్యార్థులతో మెడిటేషన్ చేయించాలి. వయసుపెరిగేకొద్దీ.. ఒత్తిడిని ఎలా అధిగమించాలి? కోపాన్ని ఎలా కంట్రోల్ చేయాలి? అన్నవి చెప్పాలి. కమ్యూనికేషన్ ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. కనీసం మూడు భాషలు మాట్లాడేలా చూడాలి. మెంటల్ హెల్త్‌పై అవగాహన కలిగించేలా ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలి. అన్నింటికన్నా ముఖ్యంగా ప్రకృతిని ఎలా కాపాడుకోవాలన్నది చెప్పాలి. వీటి తర్వాతే మిగిలిన సబ్జెక్టులుండాలి. జీవితంలో కష్టం ఎదురైతే పాఠశాలలో చెప్పిన మోటివేషన్ క్లాస్ గుర్తురావాలి. అందుకే పిల్లల్ని మోటివేట్ చేసే టీచర్లు కావాలి. ఈరోజుల్లో ఏ డిగ్రీ అయినా అది బేసిక్ ఎడ్యుకేషన్ మాత్రమే. దానితో జీవితం మారిపోదు. దానికోసం చిన్నప్పటి నుంచీ పుస్తకాలను భుజాన మోయించాల్సిన అవసరం లేదు. మార్కుల కోసం వారిని కాంపిటిషన్ మోడ్‌లో పెట్టడం మంచిది కాదు. దీని వల్ల చిన్నప్పుడే ఆందోళనకు లోనవుతున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం.. మన దేశంలో ఏటా 13,000 నుంచి 15,000 మంది విద్యార్థులు సూసైడ్ చేసుకుంటున్నారు. అకడమిక్ ఒత్తిళ్లు, ఫెయిల్యూర్‌కి భయపడటం, కుటుంబం పెట్టుకున్న అంచనాలు, డిప్రెషన్‌లాంటివి ఇందుకు కారణం. ఇన్ని వేల మంది ఆత్మహత్య చేసుకుంటున్నారంటే వారి మానసిక పరిస్థితిని అర్థం చేసుకోండి.

మన ఎడ్యుకేషన్ సిస్టమ్ మారాలి. పిల్లలు పర్సనల్‌గా స్ట్రాంగ్ కావాలి. పోలీసు అధికారులను స్కూళ్లు, కాలేజీలకు ఆహ్వానించి విద్యార్థులకు సివిక్ సెన్స్ నేర్పించాలి. చదువుకన్నా సంస్కారం ముఖ్యం. అందుకే సంస్కారం, మనోస్థైర్యం నేర్పే ఎడ్యుకేషన్ రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అని అన్నారు.



## ఈవెంట్‌లో తడబడిన రామ్‌చరణ్.. క్రికెటర్‌కు క్షమాపణలు


ప్రముఖ నటుడు రామ్‌చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' మూవీ ఈవెంట్ లో శనివారం సాయంత్రం భోపాల్‌లో ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. అయితే, వేదికపై క్రికెటర్ల గురించి ఒక్క మాటలో చెప్పాలంటూ హోస్ట్ ర్యాపిడ్‌ఫైర్ నిర్వహించారు. ఈ క్రమంలో చరణ్ కాస్త తడబడ్డారు. జస్‌ప్రీత్ బుమ్రా కు తాను అభిమానిని అని చెప్పిన చరణ్.. ఆయన్ను ఫుట్‌బాల్ ప్లేయర్‌గా పేర్కొన్నారు. సంబంధిత క్లిప్పింగ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. దీనిపై స్పందిస్తూ రామ్‌చరణ్ క్షమాపణలు చెప్పారు."నేను కొన్నిసార్లు పేర్లను మర్చిపోతుంటా. జనసందోహం, అక్కడ హంగామా మధ్య అనుకోకుండా పొరపాటు జరిగింది. జస్‌ప్రీత్ బుమ్రాకు క్షమాపణలు. ఆయన్ను నేను గౌరవిస్తాను. ఆయన ఆటకు నేను పెద్ద ఫ్యాన్. బ్యాటర్లు వెనకడుగు వేసేలా మీ నిలకడైన ఆటతీరు భారతీయులంతా గర్వపడేలా చేస్తోంది" అని కొనియాడారు.ఈవెంట్ నిర్వహించిన ప్రాంతం విషయంలోనూ చరణ్ పొరపడ్డారు. భోపాల్‌కు బదులు బిహార్ అని ప్రస్తావించారు. అయితే, తన పొరపాటును వెంటనే గ్రహించారు.

## పెద్ది డ్యాన్స్ ట్రై చేద్దామా.. ఇన్‌స్టా స్టోరీస్‌లో 'పెద్ది' పోస్టర్లతో ఆసీస్ క్రికెటర్ రచ్చ రచ్చ!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప' సినిమాలోని 'తగ్గేదే లే' డైలాగులు, సాంగ్స్‌కు రీల్స్ చేసి సోషల్ మీడియాలో రచ్చ లేపిన ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆ రీల్స్‌తో తెలుగు ఆడియన్స్‌కు విపరీతంగా దగ్గరైన వార్నర్.. ఆ తర్వాత యంగ్ హీరో నితిన్ నటించిన 'రాబిన్ హుడ్' సినిమాలో ఒక క్రేజీ క్యామియో (ప్రత్యేక పాత్ర) రోల్ ప్లే చేసి వెండితెరపై కూడా అలరించాడు. ఇక రీల్స్‌తో మొదలైన వార్నర్ టాలీవుడ్ ప్రయాణం.. ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ రాబోయే మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'పెద్ది' కి అఫీషియల్ సపోర్ట్ ఇచ్చాడు.

రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషనల్ కంటెంట్, అఫీషియల్ పోస్టర్లను డేవిడ్ వార్నర్ తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్లలో షేర్ చేశాడు. ముఖ్యంగా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లను పోస్ట్ చేస్తూ.. పెద్ది డ్యాన్స్ ట్రై చేద్దామా అని పోల్ పెట్టగా సుమారు 94 శాతం మంది ́వం అని సమాధానం ఇచ్చారు. దీంతో మెగా ఫ్యాన్స్ వార్నర్ చేసిన పోస్టులను సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ చేస్తున్నారు.'ఆర్ఆర్ఆర్' తర్వాత రామ్ చరణ్ నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటిసారి చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తుండటం విశేషం. గతంలో 'పుష్ప', 'ఆర్ఆర్ఆర్' సినిమాలపై రీల్స్ చేసిన వార్నర్, ఇప్పుడు 'పెద్ది' సినిమాకు ఒక ప్రమోటర్ లాగా సపోర్ట్ ఇవ్వడం ఈ ప్రాజెక్టుకు గ్లోబల్ వైడ్‌గా మంచి బజ్ క్రియేట్ అవుతుంది.

## 'దృశ్యం 3' కలెక్షన్ల సునామీ.. 3 రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లోకి.. తగ్గేదే లేదంటూ భారీ వసూళ్లు



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ నటించిన 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఈ చిత్రం కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. మే21న విడుదలైనప్పటి నుంచి ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ అనేక ప్రాంతాల్లో హౌస్‌ఫుల్ షోలతో రన్ అవుతోంది. శనివారంతో మూడు రోజులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లతో మోహన్ లాల్ కెరియర్లో మరో బ్లాక్‌బస్టర్?గా నిలిచింది.

ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, క్రైమ్ థ్రిల్లర్ 'దృశ్యం 3' శనివారం (మే23న) ఒక్కరోజే రూ.13.70 కోట్ల నెట్ కలెక్షన్లు రాబట్టింది. ఇందులో మలయాళ వెర్షన్ నుంచి అత్యధికంగా రూ.11.65 కోట్లు రాగా, తెలుగు వెర్షన్ రూ.1.2 కోట్లు, తమిళం రూ.60 లక్షలు, కన్నడ వెర్షన్ రూ.25 లక్షలు వసూలు చేశాయి. దీంతో ఇండియాలో మూడు రోజుల్లో మొత్తం గ్రాస్ కలెక్షన్లు రూ.47.17 కోట్లకు చేరుకోగా, నెట్ కలెక్షన్లు రూ.40.60 కోట్ల వసూళ్లు నమోదు చేసింది.

ఓవర్సీస్‌లోనూ ఈ చిత్రానికి అద్భుతమైన స్పందన లభిస్తోంది. శనివారం ఒక్కరోజే ఓవర్సీస్‌లో రూ.25 కోట్లు రాబట్టి, మొత్తం విదేశీ మార్కెట్లలో రూ.70 కోట్ల గ్రాస్ మార్క్ అందుకుంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం గ్రాస్ కలెక్షన్లు రూ.117.17 కోట్ల క్లబ్?లో చేరి బాక్సాఫీస్ దండయాత్ర కొనసాగిస్తోంది. ముఖ్యంగా తమిళం, కన్నడతో పోలిస్తే తెలుగులోనే చిత్రానికి ఎక్కువ ఆదరణ లభించడం విశేషం.

దేశవ్యాప్తంగా 5,185 షోలలో ప్రదర్శితమవుతున్న ఈ చిత్రం మే 23న మొత్తం 50.2 శాతం ఆక్యుపెన్సీ నమోదు చేసింది. మలయాళ వెర్షన్‌కు అత్యధికంగా 66.52 శాతం ఆక్యుపెన్సీ నమోదవగా, తమిళ వెర్షన్‌కు 50.69 శాతం స్పందన లభించింది. తెలుగు వెర్షన్ 25.19 శాతం, కన్నడ వెర్షన్ 24.27 శాతం ఆక్యుపెన్సీ నమోదు చేశాయి. ఆడియన్స్ థియేటర్స్?కి పోటెత్తడం చూస్తుంటే, 'దృశ్యం 3' మరో భారీ మైల్ స్టోన్ దిశగా దూసుకెళ్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సినిమాకి ఫస్ట్ డే కంటే సెకండ్ డే మౌత్ టాక్ ఊపందుకుంది. ఈ క్రమంలోనే మోహన్ లాల్ ఫ్యాన్స్ నుంచి థ్రిల్లర్ ఆడియన్స్ వరకు థియేటర్లో క్యూ కడుతున్నారు. అందువల్ల మేకర్స్ సైతం థియేటర్లు పెంచుతూ సినిమాపై మరింత హైప్ పెంచుతున్నారు. దర్శకుడు జీతు జోసెఫ్ ఈసారి కథలో సస్పెన్స్ కంటే జార్జికుట్టి కుటుంబ భావోద్వేగాలపై ఎక్కువ దృష్టి పెట్టారు. చివర్లో దృశ్యం 4కి సంబంధించిన హింట్ కూడా ఇవ్వడంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది.




## అవన్నీ ఫేక్... బాధ్యులపై చర్యలు

ఏఐ సహాయంతో అసభ్యకర రీతిలో తన ఫొటోలను సృష్టించి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రముఖ కథానాయిక రుక్మిణీ వసంత్. వ్యక్తిగత గోప్యతను ఉల్లంఘించి ఇలాంటి ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని వ్యాఖ్యానిస్తూ ఎక్స్ వేదికగా ఓ నోట్‌ని విడుదల చేశారు. "ఏఐ ఉపయోగించి సృష్టించిన నా ఫొటోలను ఆన్‌లైన్‌లో వైరల్ చేయడాన్ని నేను, నా టీమ్ గమనించాము. అవన్నీ ఫేక్. ఏఐతో చేసినవి అని స్పష్టం చేయదలుచుకున్నా. ఇలాంటి ఫొటోలు, కంటెంట్‌ని సృష్టించి ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యం. ఈ వ్యవహారాన్ని మేము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఫొటోలు క్రియేట్ చేసిన వారితో పాటు, ఆన్‌లైన్ వేదికగా వైరల్ చేస్తున్న వారిపైనా న్యాయపరంగా, సైబర్ క్రైమ్ ద్వారా చర్యలు ప్రారంభించాం. ఇలాంటి కంటెంట్, ఫొటోలను ఆన్‌లైన్‌లో పంచుకోవడం మానుకోవాలని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నా" అని అందులో పేర్కొన్నారు. రుక్మిణి స్విమ్మింగ్ పూల్ వద్ద ఫొటోషూట్ చేయించుకుంటున్నట్లు ఉన్న కొన్ని ఫొటోలు, వీడియోలు వైరలవడంతో దీనిపై రుక్మిణీ తాజాగా స్పందిస్తూ ఫేక్ అని స్పష్టం చేశారు. సినిమా, పబ్లిక్ ఈవెంట్స్‌కు హాజరయ్యే నటీమణులను అభ్యంతరకర రీతిలో జూమ్ చేసి ఫొటోలు తీయడంపై రుక్మిణి ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఆమె ప్రస్తుతం ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న 'డ్రాగన్' సినిమాలో నటిస్తున్నారు.



Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com